## శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో బాలభోగం కార్యక్రమాలు



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్** శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో బాలభోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు బాలభోగం, తీర్థప్రసాద గోష్టి, 10 గంటలకు మహా పూర్ణాహుతి, హనుమత్ సేవ, వసంతోత్సవం, చక్రస్నానం వంటి పూజలు నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, దేవతోద్వాసన, ద్వాదశ సేవలు, తిరుమంగయ్ ఆల్వార్ ఉత్సవం, దోపు ఉత్సవం తదితర కార్యక్రమాలు భక్తి భావంతో జరిగాయి.ఈ కార్యక్రమాల్లో యజ్ఞచార్యులు ముడుంబై పవన్ కుమారాచార్యులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు, అర్చకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఘనంగా



**డైనమిక్ న్యూస్, మాసాయిపేట్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119వ జయంతిని మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**మఠంపల్లి, డైనమిక్ న్యూస్** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం నిత్యాభిషేకాలు, నిత్య హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం స్వాతి కల్యాణం, గరుడసేవను దేవాలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్, కార్యనిర్వహణ అధికారి బి. జ్యోతి పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: అదనపు కలెక్టర్



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరకాలం నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. ఆదివారం ఆయన 119వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించిన అనంతరం సభను ప్రారంభించారు. బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని, కార్మికులు, రైతుల సంక్షేమానికి అనేక చట్టాలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గంలో కీలక పదవులు నిర్వహిస్తూ దేశానికి విశేష సేవలందించారని అన్నారు.మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి తదితరులు కూడా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం -- నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని కలెక్టర్ పిలుపు



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** రబీ సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు.నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శుభ్రమైన ధాన్యం తీసుకువస్తే గ్రేడ్ "ఎ"కు ?2389, కామన్ రకానికి ?2369 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.జిల్లాలో 401 కొనుగోలు కేంద్రాలు, 124 రైస్ మిల్లులు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు. కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ...

## సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వానికి కృషి చేసిన గొప్ప మహానీయుడని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన 119వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల సమీపంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపారమని, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సాంకేతిక పరిజ్ఞానాన్ని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు




**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా నిలిచారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. యువత ఆయన ఆలోచనలను అనుసరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ నరసింహ చారి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల కలయిక



**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో ఆదివారం 50 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. 1972--75 మధ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదివిన విద్యార్థులు కలసి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వేలాద్రి, అయ్యగార్లను ఘనంగా సత్కరించారు. జీవితంలో బాధ్యతలు పూర్తిచేసుకుని ఆరోగ్యంగా సంతోషంగా గడపాలని భావిస్తూ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నామని వారు తెలిపారు.కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలసైదయ్య, నరసింహారావు, సుబ్బారావు, నర్సిరెడ్డి, జానయ్య, రామారావు, కృష్ణకుమారి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఖమ్మం వెళ్లి వస్తూ మార్గమధ్యలో ఆగినారు



**డైనమిక్ న్యూస్ మోతే ఏప్రిల్ 5** మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్డు పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఖమ్మంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవానికి వెళ్లి వస్తూ మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆపారు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బయ్య గంగరాజు యాదవ్. కోల రవి. బానోత్ రవి దుశర్లమల్లయ్య. మల్లయ్య. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## షాలోమ్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్:** ఈస్టర్ పండుగను పురస్కరించుకొని శ్రీ నగర్ కాలనీ లోని షాలోమ్ చర్చ్‌లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , 18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ హాజరై ఆరాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రాంతంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి, వేగంగా పూర్తి చేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం, నాయకులు క్రైస్తవ భక్తులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితం ప్రేమ, శాంతి, ఐక్యత పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాలోమ్ సంఘ సెక్రటరీ డాక్టర్ పి. డానియల్ , ట్రెజరర్ ఎన్. స్వాతి రాజ్ కుమార్, సుమలత, విజయలక్ష్మి, ధారా విములమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు. షాలోమ్ సంఘ కాపరి రెవరెండ్ జి.జె. కాంతారావు గారు ప్రార్థనలు నిర్వహించారు.
ఈస్టర్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా



**డైనమిక్ న్యూస్, టేక్మాల్** టేక్మాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి (సమతా దివస్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, ఆదర్శ యువజన సంఘం సభ్యులు బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సుధాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కేంద్ర కేబినెట్‌లో సుదీర్ఘ కాలం సేవలు, 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా పోషించిన పాత్ర విశేషమన్నారు. సమానత్వం కోసం ఆయన ఆశయాలను కొనసాగించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎర్రలో శేషు, రాకేష్, విద్యాసాగర్, దేవేందర్, లక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

### నివాళులర్పించిన శ్రీనివాస పురం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ జింకల వీరాంజనేయులు



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సమతా దివస్ వేడుకలను ఆదివారం హుజూర్ నగర్ మండలం శ్రీనివాస పురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీనివాస పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్టా శ్రీనివాస రావు, బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్టా శ్రీనివాస రావు మాట్లాడుతూ, సామాజిక న్యాయం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జింకల వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కుక్కడపు శ్రీకాంత్ పాల్గొని బాబూజీకి నివాళులు అర్పించారు.

